నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | NIRMAL | పేజీలు : 8 PAGES


> "30 నాడు పోలింగ్, 3వ నంబర్‌లో కారు గుర్తు, డిసెంబర్ 3న డబ్బాలు తెరిస్తే.. దుమ్ము లేవాలే. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చెన్నూర్ నియోజకవర్గం మొత్తం అత్యధిక మెజార్టీతో గెలవాలే.."
>
> - మంత్రి కేటీఆర్.

> "**చెన్నూర్‌లో పైసల** సంచులు దిగినయంటా ఏం చేద్దాం మరీ.. పైసలు జోరుగా తీసుకోండి. ఇస్తే మంచిగ రూ.10 వేలు తీసుకోండి. బాగా బలిసి కొట్టుకుంటున్నరు. వాళ్ల పైసలు తీసుకోండి ఏం కాదు.. కానీ.. ఓటు మాత్రం కారు గుర్తుకు వేయండి.. సోదరుడు, తమ్ముడు, మా కుటుంబ సభ్యుడు, మీ అందరి అభిమాన నాయకుడు ఐదేళ్లలో చెన్నూర్ రూపురేఖలు మార్చిన యువకుడు, ఉత్సాహవంతుడు, అద్భుతమైన నాయకుడు ఉజ్వలమైన భవిష్యత్ ఉన్న నాయకుడు మా తమ్ముడు బాల్క సుమన్‌ను గెలిపించండి.."
>
> - ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.



చెన్నూర్ ప్రజా ఆశీర్వాద ర్యాలీకి తరలివచ్చిన జన సందోహానికి అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

# చెన్నూర్ చైతన్యం చూపండి..

..2, 8లో

## కాళేశ్వరం బ్యాక్ వాటర్‌లో భూములు మునిగే రైతులకు న్యాయం చేస్తాం..

- సుమన్ చేతిలోనే వివేక్ ఓటమి, ఆయన రాజకీయ జీవితానికి సమాధి కట్టడం రాసి ఉంది..
- చెన్నూర్ 'ప్రజా ఆశీర్వాద ర్యాలీ'లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్





చెన్నూర్ ప్రజా ఆశీర్వాద ర్యాలీకి తరలివచ్చిన ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి బాల్క సుమన్

**"కాంగ్రెసోళ్లకు బాగా పైసలున్నయ్.** ఆడ, ఈడ సంపాదించి ఓటుకు రూ.10 వేలు ఇస్తరట. బరాబర్ తీసుకోండి. ఏం బాధలేదు. ప్రమాణం చేయమంటరు. చేస్తూ మనసులోనే తుప్పాల్.. తుప్పాల్ అనుకోండ్రి. కానీ.. చెన్నూర్ చైతన్యం చూపించి, ఓటు మాత్రం కారు గుర్తుకే వేయండి..'' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద ర్యాలీ'లో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మా తమ్ముడు సుమన్ కాళేశ్వరం బ్యాక్ వాటర్‌లో భూములు మునుగుతున్నాయని చెప్పాడని తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం కావాలే.. కరకట్టలు కట్టాలే లేదా ఆ రైతులకు పైసలు ఇయ్యాలే.. అని చెప్పిండు. నేను మాట ఇస్తున్నా.. తమ్ముడిని పెద్ద మెజార్టీతో గెలిపియ్యండి.. ఆ సమస్యకు పరిష్కారం నేను చూపిస్తాని మాటిచ్చారు. చెన్నూర్ ఎస్సీ నియోజకవర్గం కాబట్టి అందరికీ దళితబంధు వస్తుందన్నారు.

*- మంచిర్యాల, నవంబర్ 27(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## రైతులను పగబట్టిన కాంగ్రెస్..

ఆదిలాబాద్, నవంబర్ 27(నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ పార్టీ రైతులపై పగబట్టింది. ఎవుసాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర పన్నుతున్నది. రైతు వ్యతి రేఖ విధానాలకు తెరలేపుతున్నది. సీఎం కేసీఆర్ సారు 24 గంటలు ఉచిత కరెంటిచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేస్తుంటే.. మూడు గంటల కరెంటిస్తామని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కుండబద్ధలు కొట్టినట్టు చెబుతూ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకోవాలని చూస్తున్నది. ఎప్పటి మాదిరిగానే రైతుబంధు వేయాలని బీఆర్‌ఎస్ సర్కారు చూస్తుంటే.. వేయకుండా అడ్డు పుల్లలు వేస్తున్నది. రావాల్సిన డబ్బులు కూడా రాకుండా చేసింది. మంచిగా ఉన్న ధరణిని రద్దు చేసి మళ్లీ పాత పద్ధతి తీసుకురావాలని ప్రణాళికలు రూపొందించింది. ఒకరి భూములు ఒకరికి మారుతయ్. దీంతో పల్లెల్లో భూ తగాదాలు, ఘర్షణలు మళ్లీ మొదలైతయ్. పచ్చని పల్లెలు కల్లోల ప్రాంతాలుగా మారే చాన్స్ ఉంది. రైతుబంధు కూడా భూమి యజమానికి ఇస్తే కౌలు రైతుకు ఇవ్వమని, కౌలు రైతుకిస్తే భూ యజమానికి ఇవ్వమని మోసపూరిత మాటలు చెబుతున్నారు. మేము కాంగ్రెస్‌కు మద్దతిచ్చి కోరి కష్టాలు తెచ్చుకోం. రైతు పక్షపాతి కేసీఆర్‌కే మద్దతు తెలుపుతం.



*- బోండ్ల రమేశ్, రైతు, పల్లి (బీ), తలమడుగు (ఆదిలాబాద్ )*

# భస్మాసుర హస్తం



## కాంగ్రెస్‌కు అవకాశమిస్తే తెలంగాణ ఆగమైతది

- మూడు గంటల కరెంటిచ్చి రైతులను అంధకారంలోకి నెట్టేస్తది..
- పెరిగిన భూముల ధరలు ఢమాల్ అని పడిపోతయ్..
- మళ్లీ దుబాయ్ వంటి ప్రాంతాలకు వలసలు మొదలైతయ్..
- రైతుబంధు, రైతుబీమాపై నీలినీడలు కమ్ముకుంటయ్..
- ధరణిని ఎత్తేస్తే దళారుల రాజ్యం మళ్లీ వస్తది..
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైతది..

**రాష్ట్రం ఆవిర్భవించడం,** ఉద్యమ నాయకుడు కేసీఆర్ సీఎం కావడం వల్ల తెలంగాణవాసులు సుభిక్షంగా ఉన్నారు. పదేండ్లలో పల్లె, పట్టణ రూపురేఖలు మారిపోయాయి. రైతులు, సబ్బండ వర్గాలు బీఆర్‌ఎస్ వెన్నంటి ఉన్నారని గ్రహించిన కాంగ్రెసోళ్లు.. అసెంబ్లీ ఎన్నికల వేళ విచక్షణ రహితంగా విషాన్ని చిమ్ముతున్నారు. 24 గంటల ఉచిత కరెంటుకు బదులు మూడు గంటలిస్తామని, 3,5 హెచ్‌పీ మోటర్లకు బదులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని, రైతుబంధు దుబారా అని, ధరణి పోర్టల్‌ను ఎత్తేసి భూమాత తీసుకొస్తామని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే వ్యవస్థలన్నీ కుప్పకూలి పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకప్పుడు నీళ్లు, కరెంట్ లేక భూములకు ధరలు ఉండేవి కావు. బీఆర్‌ఎస్ అన్ని సదుపాయాలు కల్పించిన తర్వాత భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రధాన రహదారుల వెంట ఎకరాకు రూ.3 కోట్ల వరకు ఉండగా.. ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా ఎకరాకు రూ.50 లక్షలు పలుకుతోంది. ఇప్పుడు తప్పిదారిన కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ మునుపటి పరిస్థితులు పునరావృతం కాకతప్పదనే చర్చ జరుగుతోంది. ధరణి వ్యవస్థను ఎత్తేస్తే రైతుల చేతిలో ఉన్న భూములు అధికారుల చేతిలోకి వెళ్తాయి. రైతుబంధు, రైతుబీమా, ధాన్యం కొనుగోలు, ఎరువులు, విత్తనాలకు ఆగం అవుతాము. సాగు విస్తీర్ణం పడిపోయి, దిగుబడి తగ్గుతుంది. ఇంకా, ప్రతి ఆరు నెలలకోసారి పహాణీ, మరేదైనా సర్టిఫికెట్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. పదేండ్లు కష్టపడి నిర్మించుకున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఒక్కసారి కుప్పకూలి పోతుంది. గతంలో మాదిరిగా గ్రామీణ ప్రాంత యువత వలసలు వెళ్లే పరిస్థితులు వస్తాయనే వాదనలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

*- నిర్మల్, నవంబర్ 27(నమస్తే తెలంగాణ)*